నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నాగేశ్వర్‌రావు తెలిపారు. అంబర్‌పేట ఫీడర్ పరిధిలోని అంబర్‌పేట, ఎంసీహెచ్ కాలనీ, ఆకాష్‌నగర్, రామకృష్ణనగర్, వినాయక్‌నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు... అయ్యప్ప టెంపుల్ ఫీడర్ పరిధిలోని సాయిదత్తా నర్సింగ్‌హోం, టెలిఫోన్ ఎక్స్చేంజ్, శివం, మల్లికార్జున్‌నగర్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నేడు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



కాచిగూడ: మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఈనెల 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం తెలిపారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఉదయం 10గంటలకు నిర్వహించే జయంతి వేడుకల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే విగ్రహాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, టౌటుపల్లి సురేష్, బిళ్ళ పండరినాథ్, జెల్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుసుమ హరనాథ వ్రతం



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నల్లకుంట: నల్లకుంట డివిజన్ పరిధిలోని కుసుమ హరినాథ ఆశ్రమంలో గురువారం కుసుమ హరనాథ వ్రతం, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చన, భజన చేశారు. కుసుమహర ఫౌండేషన్ అధ్యక్షుడు బృందావనం మాణిక్‌రావు, గౌరవ సలహాదారుడు మారేపల్లి వెంకటరమణ, ముట్నూరి పెంటయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

మల్లన్నస్వామి ఉత్సవాల ఏర్పాట్లకు సాయం చేస్తా



ఏర్పాట్లపై ఆలయ కమిటీ ప్రతినిధులతో చర్చిస్తున్న కార్పొరేటర్ పద్మ

అంబర్‌పేట: మల్లన్నస్వామి ఉత్సవాల ఏర్పాట్లకు తనవంతు సాయం చేస్తానని బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి తెలిపారు. డివిజన్‌లోని గంగబౌలి వద్ద ఉన్న మల్లన్న సాగర్ ఆలయంలో త్వరలో జరగనున్న వేడుకల ఏర్పాట్లపై ఆమె గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బి.వెంకట్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి: మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గనులు, భూగర్భ రిటైర్డ్ డైరెక్టర్, సంస్థ గౌరవ అధ్యక్షుడు వీడి రాజగోపాల్ రచించిన ''ఓ మనిషి.. మారవా.!''పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం చిక్కడపల్లిలో జరిగింది. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు రవీందర్ బాబు, జె.విద్యాధర్‌రావు, వాసిరెడ్డి మల్లీశ్వరి, నాళేశ్వర్ శంకరం, బికిక కృష్ణ, ఎఎల్ కృష్ణారెడ్డి, వెంకటస్వామి నాయుడు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ.. సమస్యల ఒడి.!

- అస్తవ్యస్తంగా అంగన్‌వాడీల నిర్వహణ
- రెండు నెలలుగా నిలిచిపోయిన కోడిగుడ్ల సరఫరా
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు



అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన మెనూ



ఎంసీహెచ్ క్వార్టర్స్‌లోని అంగన్‌వాడీ కేంద్రం



ఖాళీగా ఉన్న కోడిగుడ్ల ట్రేలు

కవాడిగూడ: ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని అంగన్‌వాడీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో వాటి ఏర్పాటు లక్ష్యం నీరుగారుతోంది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు శారీరక, మానసిక అభివృద్ధితో పాటు 5 సంవత్సరాలలోపు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డవలప్‌మెంట్ సర్వీస్) పోషకాహారాన్ని అందించేందుకు ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అంగన్‌వాడీల నిర్వహణ కొనసాగుతోంది.

హిమాయత్‌నగర్ సెక్టార్ పరిధిలో...

◆ హిమాయత్‌నగర్ సెక్టార్ పరిధిలో 125 మంది గర్భిణులు, 1237మంది బాలింతలు, మూడేళ్ల లోపు చిన్నారులు 848, ఆరేళ్ల లోపు చిన్నారులు 259మంది అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థులుగా కొనసాగుతున్నారు. ఇక్కడ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అసలత్వం కారణంగా రెండు నెలలుగా కోడిగుడ్ల సరఫరా నిలిచిపోయింది. అయినా పట్టించుకునే వారు కరువయ్యారు. అనేక అంగన్‌వాడీ సెంటర్లకు టీచర్లు లేక మరికొన్ని అంగన్‌వాడీ సెంటర్లకు కొన్నేళ్లుగా ఆయాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఇబ్బందిగా మారడంతో పలు అంగన్‌వాడీ కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి.

సోమవారం నుంచి కోడిగుడ్లు అందిస్తాం

రెండు నెలలుగా అంగన్‌వాడీ సెంటర్‌లకు కోడిగుడ్ల సరఫరా నిలిచిపోయింది. ఈ విషయంపై ఉన్నతాధికారులను సంప్రదించాం. సోమవారం నుంచి కోడి గుడ్ల సరఫరా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

– బాల, హిమాయత్‌నగర్ సెక్టార్ సూపర్‌వైజర్

క్రమశిక్షణతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్



విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్, కార్పొరేటర్ గౌస్‌ఉద్దీన్

ముషీరాబాద్: విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. గురువారం భోలక్‌పూర్‌లోని అంజుమన్ హై స్కూల్, మదీపా ఉల్ ఉలూం హైస్కూల్ విద్యార్థులకు ఎస్‌ఎస్‌సీ మోడల్ పేపర్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యపై విద్యార్థులు దృష్టిసారించాలని భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఎంఐఎం పార్టీ పేద విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్‌లు, పుస్తకాలు ప్రతి ఏటా అందజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గౌస్‌ఉద్దీన్, భోలక్‌పూర్ ఎంఐఎం ఇన్‌చార్జి యామిన్‌ఖాన్, నాయకులు షరీఫ్, నూర్‌ఉల్ ఆసన్, అంజుమన్ సోసైటీ చైర్మన్ అక్తర్ ఆలీ, ఐరన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అజిమ్‌ఆలీ, సీనియర్ నాయకులు లైక్ ఖాద్రీలు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు వెంటనే పూర్తిచేయాలి

ముషీరాబాద్: భరత్‌నగర్‌లో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని బీఆర్‌ఎస్ యువ నేత ముఠా జైసింహ అన్నారు. గురువారం భరత్‌నగర్ ప్రజల ఫిర్యాదు మేరకు జీహెచ్‌ఎంసీ ఏఈ మురళీతో కలిసి భరత్‌నగర్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



భరత్‌నగర్‌లో ఏఈ మురళీతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న ముఠా జైసింహ

బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, దీన్‌దయాల్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజు, పూస గోరక్‌నాథ్, శ్రీశైలంయాదవ్, కార్తీక్ యాదవ్, సాయి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ విద్యార్థుల జిల్లా కలెక్టరేట్ల ముట్టడి



సమావేశంలో ఆర్.కృష్ణయ్యతో కలిసి మాట్లాడుతున్న వేముల రామకృష్ణ

కాచిగూడ: విద్యార్థుల ఫీజు బకాయిలు, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఈనెల 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు, ఆర్డీఓ, మండల తహసీల్దార్ కార్యాలయాల ముట్టడిని నిర్వహిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తెలిపారు. గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, గుజ్జ సత్యంతో కలిసి ఆయన మాట్లాడారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇంజినీరింగ్, పీజీ , డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ, విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయలన్నారు. కాలేజీ విద్యార్థులకు సంవత్సరంకు రూ.20వేల స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.1800 నుంచి రూ.15వేలకు పెంచాలన్నారు. బీసీ కాలేజీ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

దశాలవారీగా పైపులైన్ వ్యవస్థ ఆధునీకరణ

అంబర్‌పేట: నియోజకవర్గంలో పైపులైన్ ఆధునీకరణకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. గోల్నాక డివిజన్ న్యూ అంబేద్కర్‌నగర్‌లో రూ.24 లక్షల అంచన వ్యయంతో డ్రైనేజీ పైపులైన్ పనులను చేపట్టనున్నారు. గురువారం స్థానిక కార్పొరేటర్ లావణ్యతో కలిసి ఈ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాలం చెల్లిన తాగు నీరు, డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థను దశలవారీగా ఆధునీకరిస్తామన్నారు. ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం బస్తీలో పర్యటించి స్థానికులు ఎదుర్కుంటున్న సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారని అన్నారు.



న్యూ అంబేద్కర్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం విష్ణువర్ధన్ మేనేజర్ రోహిత్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మనోహర్, బీఆర్‌ఎస్ నేతలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

భారతీయ సినీ సంగీతానికి పట్టాభిషేకం



ఇందు నయనకు వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును బహుకరింస్తున్న వంశీ రామరాజు

చిక్కడపల్లి: తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో సులువుగా గానం చేయటంలో ప్రతిభావంతురాలు ఇందు నయన అని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు ప్రశంసించారు. గురువారం త్యాగరాయ గానసభళక్ష వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) ఆధ్వర్యంలో భారతీయ సినీ సంగీతానికి పట్టాభిషేకం పేరిట ప్రముఖ గాయకుడు వైఎస్ రామకృష్ణ నిర్వహణలో ఇందునయన దక్షిణ భారత భాషా సినిమాలతో పాటు పాటలను పాడి ప్రేక్షకుల అందుకున్నారు. అనంతరం వంశీ రామరాజును శాలువాతో ఇందు నయనను సత్కరించి వంశీ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును బహుకరించి అరుదైన గాయని అని అభివర్ణించారు. వేదికపై శైలజ సుంకరపల్లి, వైఎస్ రామకృష్ణ, వ్యాఖ్యాత సుధామయి పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికే డివిజన్ అధ్యక్ష పదవి



సమావేశంలో కార్పొరేటర్ పావని, రిటర్నింగ్ అధికారి రవిప్రసాద్‌గౌడ్

చిక్కడపల్లి: కష్టపడి పనిచేసే వారికే బీజేపీ డివిజన్ అధ్యక్ష పదవిని బీజేపీ రాష్ట్ర అధిష్టానం మేరకు నిర్ణయిస్తామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం అశోక్‌నగర్‌లోని కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో గాంధీనగర్ డివిజన్ బీజేపీ డివిజన్ అధ్యక్ష పదవికి ఆశావహులు, అర్హుల వివరాలను సేకరించి నియామక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్, రిటర్నింగ్ అధికారి రవిప్రసాద్‌గౌడ్ పాల్గొని ప్రసంగించారు. గాంధీనగర్ డివిజన్ నుంచి అధ్యక్ష పదవికి ఐదుగురి పేర్లను పరిశీలనలోకి వచ్చాయని అన్నారు. ఈ పేర్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గానికి పంపిస్తామని తెలిపారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రామ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, దామోదర్, బూత్ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్‌లు, వివిధ మోర్చా అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఆత్మీయ సత్కారం

చిక్కడపల్లి: గ్రంథాలయ ఉద్యోగులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు సేవలందినప్పుడే వారి మన్ననలను పొందుతారని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం అశోక్‌నగర్ నగర గ్రంథాలయంలో సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చాగంటి అయోధ్య, కార్యదర్శి వరప్రసాద్, అసోసియేటెడ్ ప్రసిడెంట్ బొల్లం మహేందర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి పొట్లూరి పద్మజ, సంఘం వైస్ ప్రసిడెంట్‌లు వెంకటేష్‌యాదవ్, కృష్ణారెడ్డి, రమేష్, కోశాధికారి రామ్మోహన్, సంయుక్త కార్యదర్శులు హరిబాబు, శ్రీనివాస్, శంకర్, మహేష్, ప్రచార కార్యదర్శి సుభీష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతిభారెడ్డి, శుక్లాదేవి, జంగారెడ్డి, జానికీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.



హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి సత్కరిస్తున్న పొట్లూరి పద్మజ,చాగంటి అయోధ్య

విజయవంతంగా మైక్రో వాస్క్యులర్ సర్జరీ

ఆస్పత్రి చరిత్రలో ఇది తొలి సర్జరీ



కోలుకున్న రోగితో ఆస్పత్రి వైద్యులు

నల్లకుంట: నల్లకుంట ఓయూ రోడ్డులోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ రేనోవా కేన్సర్ ఆస్పత్రిలో 58 ఏళ్ల ఓ వ్యక్తికి ఎంతో క్లిష్టమైన మైక్రో వాస్క్యులర్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్సల అనంతరం పూర్తిగా కోలుకున్న రోగిని గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఏర్పాటు చేసి మీడియా సమావేశంలో ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యు.ఆజాద్ చంద్రశేఖర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రాకేష్‌శంకర్‌గౌడ్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ రెడ్డి శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా గుత్ప గ్రామానికి చెందిన గుమ్మల సాయన్న(58)కు ఏడాది క్రితం ముఖం, కుడి దవడ భాగంలో పెద్ద కణితి ఏర్పడిందని చెప్పారు. ఆ సమయంలో అన్నం మింగడం కూడా కష్టంగా మారడంతో వారం క్రితం ఇక్కడకు వచ్చారన్నారు. వైద్యులు అతడికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి విజయవంతంగా చికిత్స చేశారన్నారు. రోగికి శస్త్రచికిత్సలు చేయడంతో పాటు వార్డులో అతను కోలుకోవడానికి పూర్తి స్థాయిలో సహకారమందించిన వైద్యులు, పారామెడికల్, నర్సింగ్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో రేనోవా ఆస్పత్రి కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్టులు డాక్టర్ ఉల్లాస్, డాక్టర్ శ్రీనాథ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సమంత, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల వసతి గృహానికి రీఫ్రిజిరేటర్‌ను అందజేస్తున్న డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హిప్నో పద్మకమలాకర్



కుటుంబమే భవితకు బాసట

ముషీరాబాద్: కుటుంబమే భవితకు బాసట అని అభిజ్ఞన భారత్ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ శ్రీదేవి అన్నారు. గురువారం డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కుటుంబ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం భోలక్‌పూర్ ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుతులు అందజేశారు. అలాగే వసతి గృహానికి రీఫ్రిజిరేటర్‌ను ఇచ్చారు. శ్రీదేవి మాట్లాడుతూ... కుటుంబం ప్రతి వ్యక్తి జీవితానికి ప్రధాన ఆధార స్తంభమని అన్నారు. వ్యక్తుల మనోభావాలు, విలువలు, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మూలాధారంగా నిలుస్తోందని తెలిపారు. వ్యక్తిత్వ అభివృద్ధిలో కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అవగాహన, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ నిర్మాణంలోను కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్, నాయకులు శ్రీలక్ష్మి, జ్యోతిరాజా, జయశ్రీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

సామాజిక న్యాయవేదిక జాతీయ సమన్వయకర్త డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



కాచిగూడ: బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సామాజిక న్యాయవేదిక జాతీయ సమన్వయకర్త, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను కనీసం కొత్త సంవత్సరంలోనైనా దశలవారీగా నెరవేర్చుతూ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. గురువారం కాచిగూడలో జరిగిన సామాజిక న్యాయవేదిక ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. విద్యా, ఉద్యోగ రంగాలలో అందివచ్చే అవకాశాలకు అడ్డంకిగా ఉన్న క్రిమిలేయర్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తోందని విమర్శించారు. డిమాండ్లను సాధించుకునే దిశగా దశల వారిగా వివిధ రూపాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్, డి.కుమారస్వామి, మోక్షజ్ఞ రవి, ప్రేమ్‌లాల్, జి.సమ్మయ్య, నవీన్ కౌశల్, జితేందర్ నేత, శ్రీరాం చక్రధర్, రవికాంత్, కె.రఘురాంగౌడ్, ఎం.ప్రభు వినయ్, కుక్కల రఘుపతి, దేశిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా పద్మ

కవాడిగూడ: సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలిగా కవాడిగూడకు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు ఆర్. పద్మ నియమితులయ్యారు. ఆమె నియామకాన్ని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు హైదరాబాద్ రీజనల్ ఆఫీసర్ నయీఫ్ ఆలీకుమార్ ప్రకటించగా బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ గురువారం ఆమెకు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బీజేపీ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు.

◆ ఆర్ పద్మ మాట్లాడుతూ.. మహిళా మోర్చా కమిటీలో అనేక పదవులను బాధ్యతగా నిర్వర్తించానని అన్నారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఇప్పుడు ఈ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. పనిచేసేందుకు తనకు అవకాశం కల్పించిన కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేష్, పరిమళ్‌కుమార్, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎంసి మహేందర్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎ ప్రభాకర్ గంగపుత్ర, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. శ్రీనివాస్ ముదిరాజ్, ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి బొల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్.పద్మకు నియామక పత్రం అందజేస్తున్న ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

రైల్లో ప్రయాణికుడి బ్యాగు చోరీ

కాచిగూడ: రైల్లో ప్రయాణికుడి నగదు బ్యాగు చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్ బికనేర్‌కు చెందిన రాజు బుధవారం లాల్‌ఘర్ ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడకు వస్తున్నాడు. రైలు నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్దకు రాగానే రూ.12వేల నగదు, మొబైల్ ఫోన్ ఉన్న అతడి బ్యాగు చోరీకి గురైంది. గురువారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిజామాబాద్ రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

గర్భాలయాన్ని పంచలోహ తొడుగుతో తీర్చిదిద్దుతాం

చిక్కడపల్లి: వివేక్‌నగర్‌లోని స్వయంభూవుగా వెలసిన శ్రీఆంజనేయ స్వామి ఆలయం గర్భాలయం పంచలోహం తొడుగుతో మరింత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులతో తీర్మానించామని ఆలయ చైర్మన్ జానకీసుధాకర్, ఆలయ ఈవో ఎం.దేవనాథం తెలిపారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆంజనేయస్వామి గర్భాలయంలో వెండి మకర తోరణంతో కూడిన మండపం, భాండములు, తలుపులకు వెండి రేకు, నగిషీతో తొడుగుతో తీర్చిదిద్దుతామని అన్నారు. భవాని శంకరస్వామి, భువనేశ్వరి అమ్మవార్ల గర్భాలయ పనులకు సైతం టెండర్లు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅర్చకులు బుగ్గ లక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి, కమిటి సభ్యులు జి.పద్మావతి, నర్మస, ముక్కా రామకృష్ణ, గంధి హరిష'', నెల్లి శ్యామ్ కుమార్, సరళ నీతరాణి, ఎం.లక్ష్మీనారాయణరావు, కంది సుబ్బారావు, అముర బాలకుమార్ , దాసరి నవీన్‌ప్రసాద్, వి.వి.శివకుమార్, వి.వి.ప్రతాప్ కుమార్, తెలగశెట్టి లోకంథ్, ఎ.వెంకట్‌రావ్, మురికిగణేష్, ఎం.బి.రామకోటేశ్వర్‌రావు, ఓరుగంటి మోహన్ రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ జానకీసుధాకర్, ఈవో దేవనాథం, కమిటీ సభ్యులు